క్లుప్తంగా

ట్యాబ్ బహూకరణ

అర్వపల్లి : మండల పరిధిలోని లచ్చిరాంతండా ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థులు గురువారం ట్యాబ్‌ను బహూకరించారు. తుంగతుర్తి మండలం తూర్పుగూడెం పాఠశాల పూర్వ విద్యార్థులైన గణగణ రాజు, గుండ్ల రాజశేఖర్‌లు పాఠశాల హెచ్‌ఎం ఎలుక కృష్ణారెడ్డికి ఈ ట్యాబ్‌ను అందజేశారు. తమ గురువులు కృష్ణారెడ్డి, పురుషోత్తం, నాగరాజులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ. కృష్ణారెడ్డి, సర్పంచ్ మాణిక్యం, ఉపసర్పంచ్ రెడ్యానాయక్, ఎస్‌ఎంసీ చైర్మన్ ఆర్. రమేష్, కోడూరు హెచ్‌ఎం ఆర్. ప్రభాకర్, ఉపాధ్యాయుడు సీహెచ్. నాగరాజు, తావుర్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వల్లో మట్టి, చెత్త వేయొద్దు



హైవే వెంబడి కాల్వలను పరిశీలించి మాట్లాడుతున్న అధికారులు

అర్వపల్లి : అర్వపల్లిలో 365బీ హైవే వెంట వర్షపు నీటి కోసం నిర్మించిన కాల్వల్లో ఇళ్లు, దుకాణాల యజమానులు చెత్త, మట్టి వేయరాదని రోడ్లు, భవనాలశాఖ హైవే విభాగం డీఈఈ ధరావత్ బాలునాయక్ కోరారు. అర్వపల్లిలో హైవే వెంట కాల్వల్లో పూడిక మట్టి తొలగింపు కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. కాల్వల్లో మట్టి పోయడం, వ్యర్థాలు వేయడం వల్ల వర్షపు నీరు కాల్వల్లో నుంచి ఇళ్లకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. పూడిపోయిన కాల్వల్లో మట్టి తొలగించి, అవసరమైన మరమ్మతులు చేయిస్తున్నామని పేర్కొన్నారు. ఆయన వెంట ఏఈఈ ప్రియదర్శిని, అంజిరెడ్డి, అశోక్‌రెడ్డి ఉన్నారు.

కొత్తగూడెం వాసికి డాక్టరేట్



డాక్టరేట్ అందుకున్న సైదులు

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మెంతబోయిన సైదులు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను పొందారు. పీహెచ్‌డీలో భాగంగా డాక్టర్ దాశరథుల నర్సయ్య పర్యవేక్షణలో నల్లగొండ జిల్లా నవలా సాహిత్యం ఒక పరిశీలన అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది.

పత్రికా రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలి



కలెక్టరేట్ ఏఓ శ్రీదేవికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల అవలంబిస్తున్న అణచివేత ధోరణి ఆపివేయాలని, పత్రికారంగా అస్తిత్వాన్ని పరిరక్షించాలని టీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్, కార్యదర్శి రెబ్బ విజయకుమార్ డిమాండ్ చేశారు. సేవ్ జర్నలిజం డేలో భాగంగా గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టరేట్ ఏఓ శ్రీదేవికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో శంకరమంచి రవీందర్ శర్మ, మల్లేష్ సుంకరబోయిన వెంకటయ్య, దేవరశెట్టి వేణుమాధవ్, ఉయ్యాల నర్సయ్య పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరపాలి



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

దురాజ్‌పల్లి : రాష్ట్రంలో టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట గోపి, వేల్పుల వెంకన్న, నరసింహారావు, నరసయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ వీఆర్‌ఏ మృతి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన రిటైర్డు వీఆర్‌ఏ చింతల అచ్చయ్య (75) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడికి భార్య, నలుగురు కుమారులు ఉన్నారు. కాగా అతడి మృతదేహానికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, మూసీ ప్రాజెక్టు మత్స్య కార్మిక సంఘం మాజీ చైర్మన్లు సాదుల నర్సయ్య, అల్వాల వెంకటస్వామి తదితరులు నివాళులర్పించారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మత్స్య కార్మికసంఘం నాయకులు ఉన్నారు.

తీరిన గూడు గోస



మొదట ఇలా రేకు నీడలో..



ఆ తర్వాత ఇల్లు నిర్మించాక..

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం ఉమ్మడి మండలం మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నీరజ భర్త సత్యనారాయణ అకాల మరణం చెందారు. సత్యనారాయణ తల్లి, భార్య నీరజ, కూతురు హరిచందనసిరి ఓ ఖాళీ స్థలంలో రాతి కట్టడానికి ఓ రేకును వేసి ఆ నీడలో కాలం గడుపుతున్నారు. నీరజ కుటుంబ దీనగాథపై 2016 సెప్టెంబర్ 4న 'అభాగ్యులను ఆదుకోరూ' శీర్షికన 'సాక్షి' కథనాన్ని ప్రచురించింది. స్పందించిన అప్పటి కలెక్టర్ సత్యనారాయణరెడ్డి.. నీరజ కుటుంబాన్ని ఆదుకోవాలని సూర్యాపేట ఆర్డీఓ నారాయణరెడ్డిని ఆదేశించగా ఆయన వెంటనే జాజిరెడ్డిగూడెం తహసీల్దార్ పులి సైదులు, ఎంపీడీఓ శిరీషలను గ్రామానికి పంపించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, అప్పటి ఎంపీపీ దావుల మనీషా మంచంపట్టిన నీరజ, ఆమె అత్తకు వైద్యం చేయించారు. దాతల సాయంతో తహసీల్దార్ సుమారు రూ.లక్ష వెచ్చించి నీరజ కుటుంబానికి ఇంటిని నిర్మించారు.

'సాక్షి'కి రుణపడి ఉంటాం



మా కుటుంబ దీనస్థితిని సాక్షి పత్రికవారు చూసి పేపర్‌లో రాయగా దాతలు, అధికారులు స్పందించి ఇల్లు నిర్మించారు. ప్రస్తుతం ఆ ఇంట్లోనే మా అత్త, నా కూతురు అందరం ఉంటున్నాం. జీవితంలో 'సాక్షి' పత్రిక కు రుణపడి ఉంటాం.

- సట్టు నీరజ, మాచిరెడ్డిపల్లి

ప్రజల మనిషి పరందాములు



పరందాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

భానుపురి : ప్రజలందరి మనిషి సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే అనుమలపురి పరందాములు అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే పరందాములు 27వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు అనుమలపురి రవిబాబు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. పరందాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, కాంగ్రెస్ నాయకులు తండు శ్రీనివాస్‌యాదవ్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల రాములు, బెంజారపు రమేష్‌గౌడ్, ఆకుల లవకుశ, కొండపల్లి నిఖిల, దిలీప్ రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వరరావు, సంజయ్, రాజేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆర్థికసాయం

సూర్యాపేట : పట్టణంలోని 27వ వార్డ్‌కు చెందిన మచ్చ ముత్తయ్య, నీలమ్మ దంపతుల కుమార్తె పూజితకు గుల్బర్గా ఈఎస్‌ఐ మెడికల్ కాలేజీలో మెడికల్ సీట్ వచ్చింది. అయితే పూజిత నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని కావడంతో స్థానిక కౌన్సిలర్ చిరివేళ్ల లక్ష్మీకాంతమ్మ వారి పరిస్థితిని జగదీశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి రూ.50వేల ఆర్థికసాయం అందించారు.

పార్కులు ప్రారంభం..

పట్టణంలోని 29వ వార్డు అంజనాపురి కాలనీలో రూ.35 లక్షలు, 48వ వార్డు కోటమైసమ్మ బజారులో రూ.37 లక్షలు, 8వ వార్డు ఇందిరమ్మ కాలనీ -3లో రూ.50 లక్షలతో నిర్మించిన అమృత్‌పార్క్‌లను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి గురువారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కమిషనర్ రామానుజులరెడ్డి, ఆయా వార్డుల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

నాగారం : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ విషయంలో ఆధారాలు సమర్పించేందుకు సిట్ అధికారుల విచారణకు వెళ్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి మద్దతుగా మండలం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో నాతి వీరమల్లు, కసిరెడ్డి రాంరెడ్డి, వల్లాల భానుప్రకాశ్, రావుల సత్తయ్య, మందుల వెంకన్న, రావుల లింగయ్య, బత్తుల కర్ణాకర్ ఉన్నారు.

నూతనకల్ : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ విషయమై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని విచారించడం, సీఎం కేసీఆర్ వివిధ జిల్లాల పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి క్లెం కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బండపల్లి స్వరూపసాగర్, బొడ్డుపల్లి అంజయ్య, ముత్యం ప్రసాద్, మాదిరెడ్డి మల్లారెడ్డి, జటంగి గణేష్, బాణాల కిరణ్ ఉన్నారు.

అర్వపల్లి : టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టకుండా మండల కాంగ్రెస్ నాయకులను గురువారం అర్వపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బైరబోయిన మహరాజు, నర్సింగ కృష్ణమూర్తి, పీఏసీఎస్ డైరెక్టర్ శిగ నసీర్‌గౌడ్, నోముల నరేష్, మాదగాని విక్రమ్, గోళ్ల వేణు ఉన్నారు.

తుంగతుర్తి : టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సిట్ అధికారుల విచారణకు వెళ్తున్న సందర్భంగా ఆయనకు మద్దతుగా తుంగతుర్తి నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న కాంగ్రెస్ నాయకులను గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఉప్పుల రాంబాబుయాదవ్, మాచర్ల అనిల్, దేవరపు రమేష్, యాకన్న, ఉప్పుల లింగయ్య, వినోద్ ఉన్నారు.

పెన్‌పహాడ్ : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ విషయమై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని విచా రించడం, సీఎం కేసీఆర్ వివిధ జిల్లాల పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో కేసగాని లక్ష్మణ్‌బాబు, శెనగాని రాంబాబుగౌడ్, ఒగ్గు సైదులు, ఎస్‌కే. సైదులు, లింగస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం

మద్దిరాల : కాంగ్రెస్ కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మామునూరి ఉపేందర్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాక అమృత మల్లు, కూజ ఎల్లేష్, నాగరాజు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు అన్యాయం



పెన్‌పహాడ్‌లో ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ ఆన్‌లైన్ నమోదు చేయిస్తున్న సంకినేని

పెన్‌పహాడ్ : పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనతో అన్నివర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని మొర్సకుంట తండాలో ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ క్యాంపును ఆయన పరిశీలించి ప్రజలకు ఉచితంగా ఆన్‌లైన్ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనకు సంబంధించి ప్రీమియంను చెల్లించినట్లయితే పంట నష్టపోయిన రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందకుండా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు, పోకల వెంకటేశ్వర్లు, చెన్ను రమణారెడ్డి, ప్రభాకర్, మామిడి మధు, రాపర్తి వెంకన్న, కర్నాటి కిషన్, వీరేందర్, మన్మథరెడ్డి, వీరు నాయక్, మీసాల శ్రీరాములు, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

ఆత్మకూర్ (ఎస్) : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని పాతర్లపహాడ్‌లో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ క్యాంప్‌ను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కేసీఆర్ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించి తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 25న హైదరాబాద్‌లో నిరుద్యోగ మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు పందిరి రామిరెడ్డి, కర్నాటి కిషన్, మన్మథరెడ్డి, వీరేందర్, అస్లాం, కర్ణాకర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, హమీద్, సారయ్య, మాధవరెడ్డి, రామిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణపై కూలీలకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సేవాసంస్థ సభ్యులు

చివ్వెంల : వర్షపు నీటిని ఒడిసిపట్టాలని మండల ఉపాధిహామీ ఈసీ వై.జ్యోతి అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా గురువారం మున్యానాయక్ తండాలో వైపీ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రావుల వీరబాబు, బద్దం భార్గవ్, కౌసల్య పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



నూతనకల్ : భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



దురాజ్‌పల్లి : నివాళులర్పిస్తున్న పీడీఎస్‌యూ, పీఓడబ్ల్యూ నాయకులు



తుంగతుర్తిలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏపూరి సోమన్న



ఆత్మకూర్ (ఎస్) : పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

నూతనకల్ : భగత్‌సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం మండల నాయకుడు సామ సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం చిల్పకుంట్లలో నిర్వహించిన భగత్‌సింగ్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జటంగి లింగయ్య, బాణాల నర్సిరెడ్డి, ఉప్పుల మల్లయ్య, కూసు బాలకృష్ణ, కూసు రామచంద్రు, ఉప్పుల రమేష్, పులుసు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఒక రణ నినాదం

దురాజ్‌పల్లి : భగత్ సింగ్ పేరు స్మరిస్తేనే భారతీయుల హృదయాలు ఉత్తేజమవుతాయని, భారతీయ సమాజానికి ఆయన ఒక రణ నినాదమని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా పీడీఎస్‌యూ, పీఓడబ్ల్యూ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సాయి గౌతమి జూనియర్ కాలేజీలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యా రాంజీ, రాణి, అనూష, మంజుల పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలి

భగత్ సింగ్ స్ఫూర్తితో మత విద్వేష, ఉన్మాద దాడులకు వ్యతిరేకంగా స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం పోరాడాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివ కుమార్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల చిన్నచూపు వహించడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, జీవన్, వాజిద్, రమేష్, పద్మ, శైలజ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాడాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరమళ్ల నరేష్, చింత శివసాయి, ఓర్సు సందీప్, బొంత అజయ్, ఆవుల శివ, చింతకాయల భరత్, చావా, సాయి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

ఆత్మకూర్ (ఎస్) : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో యువత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు జలగం సుమంత్ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో గురువారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు చిత్తలూరి గోపి, పగిడి విజయ్, గడ్డం నవీన్, నవీన్, గునగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంతృత్వ పాలన

తుంగతుర్తి : పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతోందని వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డు వద్ద వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్‌సింగ్ 92వ వర్ధంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని, భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నాయకులు చింతకుంట్ల పరమేష్, సూరారపు బుచ్చిరాములు, అనిల్, ఎల్లయ్యగౌడ్, శంబయ్య, శ్రీనివాస్, సురేందర్, రాము, చంద్రశేఖర్, ఉపేందర్, చందు పాల్గొన్నారు.

సర్పంచ్‌పై ఫిర్యాదు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని గట్టికల్లు గ్రామంలో చెరువులో పెంచిన చెట్లను ఎలాంటి తీర్మానాలు లేకుండా సర్పంచ్ అమ్ముకున్నాడని వార్డు సభ్యులు జిల్లా పంచాయతీ అధికారికి గురువారం ఫిర్యాదు చేశారు. అదే విధంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి నిధులను సర్పంచ్ వార్డు సభ్యులకు తెలియకుండా దుర్వినియోగం చేస్తున్నాడని ఫిర్యాదులో తెలిపారు. సర్పంచ్‌పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో వార్డు సభ్యులు సంద్యాల సైదులు, మద్ది మల్లేష్, సందీప్, కోటేష్, బయ్య అరుణ, అనిత, తదితరులు ఉన్నారు.

సీపీఎం జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

దురాజ్‌పల్లి : ఈ నెల 25, 26 తేదీల్లో సూర్యాపేట జిల్లాలో జరుగు సీపీఎం జన చైతన్యయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సుందరయ్యనగర్‌లో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలపై ప్రజలను చైతన్యం చేయడం కోసం యాత్ర జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం టౌన్ కార్యదర్శి బత్తుల వెంకన్న, శాఖ నాయకులు లక్ష్మయ్య, శ్రీనివాస్, కృష్ణయ్య, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు



చింతలకుంట సర్పంచ్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే



వ్యవసాయ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తిరుమలగిరి : గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ.330 కోట్ల నిధులు విడుదల చేస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జా దీపికయుగేందర్‌రావు, అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి జాతీయ పంచాయతీ అవార్డ్స్ సందర్భంగా గురువారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఎక్కువ నిధులు విడుదల చేస్తోందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా 9 మండలాల్లో ఉత్తమ గ్రామ పంచాయతీలకు ప్రశంసాపత్రాలను, అవార్డులను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు రజాక్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్, ఎంపీపీలు నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీలు దూపటి అంజలి, వీరప్రసాద్, గోరుపల్లి శారద, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

జాతీయ ఉపాధి హామీ సిబ్బందికి పే స్కేల్ అమలు చేయాలని ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ నాయకులు గురువారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు తిరుమలగిరిలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు ఎడ్ల ముక్కంటి, జిల్లా కోచైర్మన్ బొబ్బిలి సుధీర్‌రెడ్డి, నాయకులు లక్ష్మి, రవి, లక్ష్మయ్య, భిక్షం, నగేష్, యాదమ్మ, దీపిక, విజయ్, రమేష్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందిస్తాం

ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి నియోజకవర్గంలోని తిరుమలగిరి, తుంగతుర్తి మండలాల్లో 14,429 ఎకరాల్లో పంటలు దెబ్బ తిన్నాయని, ఎకరాకు రూ.10 వేల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం అందజేస్తుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వడగండ్ల వర్షానికి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, అధికారులు క్షేత్ర స్థాయిలో దెబ్బతిన్న పంటలను గుర్తించి వివరాలను అధికారులకు అందజేయాలని కోరారు. పంటలు దెబ్బతిన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడా నష్టపరిహారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ జగ్గునాయక్, హార్టికల్చర్ అధికారి స్రవంతి, వ్యవసాయ అధికారులు వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, గణేష్, వికాస్‌పాటిల్, మురళిబాబు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్ రెండూ ఒకటే..



పాదయాత్ర చేస్తున్న రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ పార్టీలు రెండూ ఒకటేనని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మాచారం, గుడిబండ తండా, అనిరెడ్డిగూడెం గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ మహాపాదయాత్ర నిర్వహించి మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకును చీల్చడం కోసం బీజేపీ పలు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలతో చాటుమాటున పొత్తుకొనసాగిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగులను ప్రభుత్వం అన్ని రకాలుగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి రమణారెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, కొండేటి పవన్, మల్గిరెడ్డి సంజీవరెడ్డి, మామిడి శ్రీనివాస్, సామ సురేందర్‌రెడ్డి, నామా అరుణప్రవీణ్, ముదిరెడ్డి ఎల్లారెడ్డి, యాట ఉపేందర్, వల్దాసు దేవేందర్, ధర్మానాయక్, బొల్లక సైదులు, దేశగాని జానయ్య, ఇటీకాల జానయ్య, పేరం జానయ్య, లింగయ్య, సోమయ్య, సైదులు, శ్రీను, మంగతా, వెంకట్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

కోదూరులో 'కంటి వెలుగు' పూర్తి

అర్వపల్లి : కోదూరులో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమం గురువారంతో పూర్తయింది. గ్రామంలో మొత్తం 1000 మందికి పైగానే కంటి పరీక్షలు చేసి అవసరమైనవారికి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. శుక్రవారం నుంచి నాణ్యతండాలో కంటి వెలుగు కార్యక్రమం మొదలవుతుందని వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఎల్. చరణ్, సిబ్బంది కె. వీరయ్య, ఎ. వేణు, కరుణ పాల్గొన్నారు.

బీమా దరఖాస్తు స్వీకరణ

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ నర్సింహ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. డ్రైవర్ కుటుంబ సభ్యుల నుంచి కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యుడు గౌడుచర్ల సత్యనారాయణ గురువారం ప్రమాద బీమా దరఖాస్తు ఫారాలను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్ల సంక్షేమం కోసం బీమాను ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి, సర్పంచ్ ఎన్.శాతవాహనరావు, సందీప్ నేత, గోపాల్‌రెడ్డి, రామాంజనేయులు, గొలుసుల మల్లయ్య, రామారావు, చంద్రు, లింగయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

పెన్‌పహాడ్ : దేశంలో బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. గురువారం సింగారెడ్డిపాలెం, అనంతారం, పొట్లపహాడ్ తదితర గ్రామాల్లో నిర్వహించిన సన్నాహక కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వారు విమర్శించారు. వచ్చే నెలలో మండల స్థాయిలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి బీఆర్‌ఎస్ నాయకులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మామిడి అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం అమృతారెడ్డి, పొదిల నాగార్జున, కట్ల నాగార్జున, దంతాల వెంకన్న, మామిడి పరందాములు, పేర్ల శ్రీధర్, రామినేని కృష్ణయ్య, చిట్టెపు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం ప్రారంభం

తిరుమలగిరి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కౌన్సిలర్ ఎం.జితేందర్ కోరారు. గురువారం పదవ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారి మల్లెల వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, ప్రవళిక, సంధ్యారాణి, నర్సింహారెడ్డి, పూర్ణశేఖర్, వార్డు ఆఫీసర్ సోమయ్య, విజయ్, ధనమ్మ, యాకూబ్‌నాయక్, హరిసింగ్, శంకర్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో పోషకాహారం

భానుపురి : చిరుధాన్యాలను తమ ఆహారంలో భాగస్వామ్యం చేసుకోవడంతో మంచి పౌష్టికాహారం పొందుతారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కొలిశెట్టి అన్నపూర్ణ అన్నారు. గురువారం పట్టణంలోని బాలాజీనగర్‌లోని విద్యార్థిబంధువు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పఖ్వాడ – 2023 కార్యాచరణలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు ఈ చిరుధాన్యాల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పందిరి జ్యోతి, ఆయా భాగ్యలక్ష్మి, పిల్లల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

45వ వార్డులో..

పట్టణంలోని 45వ వార్డులోని అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ మాట్లాడారు. చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. అలాగే గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, ఆయా, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ర్యాలీ తీస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది